



గంభీరావుపేట: గజసింగవరంలో కేటీఆర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న కొండూరి రవీందర్‌రావు, గంభీరావుపేటలో కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న కొండూరి ,మండల కేంద్రంలో కేటీఆర్‌కు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

# ప్రగతిని చూసి కేటీఆర్‌ను ఆశీర్వదించాలి

- 70 ఏండ్లలో జరగని అభివృద్ధి తొమ్మిదేండ్లలో జరిగింది
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు , ప్రజాప్రతినిధులు
- రామన్నకు మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం





సిరిసిల్ల రూరల్: నేరెళ్లలో మాట్లాడుతున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు; తంగళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు,నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలతో కలిసి ప్రచారం చేస్తున్న మహారాష్ట్ర బీఆర్‌ఎస్ నేతలు

గంభీరావుపేట, నవంబర్ 28: 70 ఏళ్లలో జరగని అభివృద్ధిని తొమ్మిదిన్నరేళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం సాధించిందని, ప్రగతితో పాటు పథకాలను స్వాగతిస్తూ మంత్రి కేటీఆర్‌ను ఆశీర్వదిద్దామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని దమ్మన్నపేట, గజసింగవరం, నాగంపేట గ్రామాల్లో మంగళవారం మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కొండూరి పాల్గొన్నారు. గ్రామాల్లో జరిగిన ప్రగతితో పాటు అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటా కేటీఆర్‌కు మద్దతుగా ఓట్లను అభ్యర్థించారు. అనంతరం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో రవీందర్‌రావు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం దక్కిందన్నారు. కుల వృత్తుల ప్రోత్సాహానికి రాయితీపై రుణాలు ఇస్తూ దేశంలో ఆదర్శమైన సంక్షేమ పథకాలను కేసీఆర్ అమలు చేశారన్నారు. 24 గంటల నిరంతర విద్యుత్తు, పంటల పెట్టుబడి, రైతు బీమా, నాణ్యమైన ఎరువులు, విత్తనాలతో పాటు మద్దతు ధరను అందిస్తూ వరి ధాన్యం సేకరించడంతో నేడు కేసీఆర్ పాలనలో పండుగలా అయిందన్నారు. ఐదేళకోసారి వచ్చే ప్రతిపక్ష నేతల బూటకపు మాటలు నమ్మవద్దని, అభివృద్ధి మన కళ్ల ముందే కనిపిస్తున్నందున ఆగమాగం కాకుండా కారు గుర్తుపై ఓటు వేసి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు సిరిగిరి లక్ష్మి, సుతారి బాలరాజు, దోమకొండ లక్ష్మి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, ఏఎంసీ చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, ఉప సర్పంచులు ఆరుట్ల అంజిరెడ్డి, దేవారెడ్డి, శంకర్, ఎంపీటీసీ లు మూడావత్ కవిత, ఎర్రం అంజి రెడ్డి, మేర్గు నాగభూషణం, నేతలు సుతారి సంపూర్ణ, వేణు, చెరుకూరి మల్లయ్య, రంగు దేవయ్య, దోమకొండ ఎల్లం, భాస్కర్, రాజు, అరుట్ల రాజిరెడ్డి, శేఖర్‌గౌడ్, నర్సవ్వ, వెంకటి, ఆనందం, చంద్రమౌళి, వార్డు సభ్యులు, ఏఎంసీ, సింగిల్ విండో డైరెక్టర్లు, గ్రామస్తులు ఉన్నారు.

## కేటీఆర్‌కు పట్టం కడుదాం

బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్ ఆధ్వర్యంలో 1500 మంది కార్యకర్తలతో పార్టీ కార్యాలయం నుంచి సుభాష్‌నగర్, సీతారాం బజార్, మీదుగా గాంధీ విగ్రహం వరకు డప్పు చప్పుళ్ల మధ్య జెండాలు పట్టుకుని జై కేటీఆర్, జై బీఆర్‌ఎస్ నినాదాలు చేస్తూ ప్రచారం నిర్వహించారు. రేపు జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటేసి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు పెద్దవేని వెంకటియాదవ్, ఉపసర్పంచ్ సింగారపు నాగరాజుగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ గోగు లింగంయాదవ్, మాజీ సర్పంచ్ పాపాగారి భూలక్ష్మి, నేతలు గంద్యాడపు రాజు, లక్కిరెడ్డి లత, కమలాకర్‌రెడ్డి, సిరిపురం అంజయ్య, చేరాల వెంకటస్వామిగౌడ్, దోసల రాజు, కరువారి శంకర్, రెడ్డిమల్ల రాజనర్సు, పిట్ల బాబు, శ్రీమతి, రాధ, కిషన్‌రావు, అభిలాష్, ఈరవేని శివయ్య, లింబయ్యగారి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సారు.. కారే ..మా గ్యారెంటీ

ముస్తాబాద్, నవంబర్ 28: గ్యారెంటీ లేని కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరని, సారు.. కారుయే మా గ్యారెంటీ అంటూ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పార్టీ జెండాలు పట్టుకొని బీఆర్‌ఎస్ డీజే పాటలతో ఆటపాటలతో ర్యాలీ నిర్వహించారు. బంధనకల్, మొర్రాపూర్‌లో కారు గుర్తుకు ఓట్లు వేసి రామన్నను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. వృద్ధులు, దివ్యాంగులు, యువకులు పార్టీ కండువా కప్పుకొని కారుకే మా ఓట్లు ..సార్‌కే మా మద్దతూ అంటూ బ్యానర్లతో వీధుల్లో తిరుగుతూ ప్రచారం చేశారు. బందన్‌కల్‌లో బీఆర్‌ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో, మొర్రాపూర్‌లో సర్పంచ్ భూక్యా దేవేందర్ ఆధ్యర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ జనగామ శరత్ రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కలకొండ కిషన్ రావు, సహకార సంఘం అధ్యక్షులు తన్నీరు బాపురావు, అన్నం రాజేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మెరుగు యాదగిరి గౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సర్పంచులు తన్నీరు గౌతంరావు, గాండ్ల సుమతి, సెస్ మాజీ డైరెక్టర్ విజయరామారావు, సీనియర్ నాయకులు వెన్నమనేని పూర్ణచందర్‌రావు, డాక్టర్ చంద్రశేఖర్ రావు, వెన్నమనేని శ్రీనివాస్‌రావు, జెల్ల వెంకటస్వామి, సీహెచ్ నర్సింగరావు, లక్ష్మణ్‌రావు, సంతోష్‌రావు, నర్సింహారెడ్డి, సర్వర్ పాషా, కొమ్ము బాలయ్య, సంతోష్‌గౌడ్, చాడ శ్రీనివాస్, చెవుల మల్లేశ్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల అంజయ్య పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో బీఆర్‌ఎస్ ప్రచారం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 28: మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. మంగళవారం ప్రచారానికి చివరి రోజు కావడంతో ఇంటింటికీ తిరిగి ఓటు అభ్యర్థించారు. ఇక్కడ బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, ఏఎంసీ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి పాల్గొన్నారు. మంత్రి కేటీఆర్ దత్తత గ్రామం రాజన్నపేటలో మాజీ ఎంపీటీసీ నమిలికొండ శ్రీనివాస్, నాయకులు నమిలికొండ శంకర్, నమిలికొండ నర్సింలు, ఎరుపుల స్వామి, భూక్యా ప్రభునాయక్, భూక్యా దేవీలాల్, హన్మంత్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణంరాజు కేటీఆర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు.

## లక్ష పైగా మెజార్టీ అందిద్దాం

సిరిసిల్ల రూరల్, నవంబర్ 28: సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత, మంత్రి కేటీఆర్‌కు లక్ష పైగా మెజార్టీ అందిద్దామని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. మంగళవారం తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల, సారంపల్లి, బాలమల్లుపల్లె, చిన్నలింగాపూర్, నేరెళ్ల, తాడూరు, రామన్నపల్లెలో మంత్రికేటీఆర్ కు మద్దతుగా ప్రచార ర్యాలీలు నిర్వహించగా మహిళలు బతుకమ్మలు, బోనాలు, డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికారు. ఇక్కడ ఎంపీపీ పడిగెల మానస, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, పుర్మాణి రాంలింగారెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, కొయ్యడ రమేశ్, బొబ్బల మంజుల, కస్తూరి లత, ఆత్మకూరి రంగయ్యయాదవ్, మాసిపెద్ది అవినాశ్‌రెడ్డి, సురభి సరిత, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, ఎంపీటీసీలు ములిగే దుర్గాప్రసాద్, మీసాల కళ, గుగ్గిల్ల లావణ్య, ఆంజనేయులుగౌడ్, సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్ గౌడ్, బీఆర్‌ఎస్ నేతలు రాజిరెడ్డి, పబ్బతి విజయేందర్‌రెడ్డి, శ్యాగ దేవేందర్, ఏనుగు రాజేశ్వర్ రావు, కస్తూరి తిరుపతిరెడ్డి, మీరాల భాస్కర్‌యాదవ్, సురభి నవీన్‌రావు, మీస రాములు, తాండ్ర రవీందర్‌రావు, సురభి నవీన్‌రావు, రేగుల అనిల్, అబ్బడి తిరుపతిరెడ్డి, సతీశ్‌రెడ్డి, అఫ్రోజ్, సిరిసిల్ల పరశురాములు, దొంతినేని చంద్రారావు, బొబ్బల మల్లేశం, మీసాల కృష్ణ ఉన్నారు.

## చివరి రోజు హోరెత్తిన ప్రచారాలు

మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస కోరారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో మ్యానిఫెస్టో పత్రాలను ఇంటింటా పంచుతూ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, పడిగెల రాజు, పుర్మాణి రాంలింగారెడ్డి, అంకారపు రవీందర్, బీఆర్‌ఎస్ టౌన్ అధ్యక్షుడు బండి జగన్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, జంగపల్లి శేఖర్, సల్లంగుల బాలకృష్ణ, క్యారం జగత్, చందు, సద్ద రోజా, సాహేద బేగం, నస్రీన్, అనిల్‌గౌడ్, పరశురాములు, భిక్షపతి, ఎండీ హమీద్, జగత్, దొంతినేని చంద్రారావు, తాండ్ర రవీందర్‌రావు, నులుగొండ శ్రీనివాస్, కర్నే బాలయ్య, మహేశ్, శోభన్, లక్మారెడ్డి, శ్రీనివాస్, రాంరెడ్డి ఉన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, జ్యోతినగర్, ముష్టిపల్లి, పెద్దూరు, సర్దాపూర్, బోనాల, చిన్నబోనాల, జగ్గరావుపల్లె, సర్దాపూర్, డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయాల్లో ఇంటింటా తిరుగుతూ కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వొజ్జల అగ్గిరాములు, విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు దడిగెల శ్రావణ్‌రావు, విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, భూక్యా రెడ్యానాయక్, పోచవేణి సత్య, పోచవేణి ఎల్లయ్య, పాతూరి రాజిరెడ్డి, కల్లూరి లత, మధు, ఒగ్గు ఉమారాజేశం, బుర్ర లక్ష్మి, మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణారావు, నేతలు గంద్ర రమేశ్‌రావు, జూపల్లి శ్రీనాథరావు, షేక్‌అలీ, బాలరాజుగౌడ్, దేవయ్య, తిరుపతినాయక్, బూర నరేశ్‌కుమార్, అజయ్, తిరుపతి, ప్రభుదాస్, కోల నర్సయ్య, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, షేక్ అలీ, కంది భాస్కర్ రెడ్డి ఉన్నారు.

## తంగళ్లపల్లిలో మహారాష్ట్ర బీఆర్‌ఎస్ నేతల ప్రచారం

తంగళ్లపల్లి మండల కేంద్రంలో మహారాష్ట్రలోని భీవండికి చెందిన పార్లమెంట్ ఇన్‌చార్జి ఎలిగేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వస్త్ర వ్యాపారులు ప్రచారం చేశారు. మంత్రికేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం తంగళ్లపల్లి ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు. సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమని, మంత్రి కేటీఆర్ భారీ మెజార్టీతో గెలువబోతున్నారని పేర్కొన్నారు. ప్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తిరుపతి, బీఆర్‌ఎస్ టౌన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రెడ్డి పర్శరాములు, మామిడాల దేవరాజ్, తుమ్మ సుదర్శన్, కొండి మల్లేశం, వంగరి గోవర్ధన్, పరమేశ్వర్, ఎనగందుల జగన్, సంజు , జలీల్ షేక్, వెంకటేశ్, రాజు, మామిడాల విజయ్, ఉమాశంకర్, తౌటు శివ, బాలు, తిరుపతి ఉన్నారు.




ముస్తాబాద్: కేటీఆర్‌కు మద్దతుగా బందనకల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు, నాయకులు, త్రీవీలర్‌పై ప్రచారం చేస్తున్న దివ్యాంగుడు పాతూరి శ్రీనివాస్‌రెడ్డి